# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తాం

● ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్,మే19 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దదగడ, పెద్దమారూర్, సింగోటం, కొందూరు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని అందుకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్, పెద్దదగడ, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సందర్శించి వాటికి కావలసిన మౌలిక వసతుల గురించి, ఉపాధ్యాయుల సంఖ్య , కంప్యూటర్ల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ నిరుపేద విద్యార్థుల విద్యకోసం ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్ మాదిరిగా మార్చ డమే లక్ష్యంగా నాణ్యమైన విద్యనందించేందుకు శాయశక్తులా కృషి చేస్తూ యావత్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మొదటగా తన సొంత గ్రామమైన పెద్దదగడ పాఠశాలను, తాను విద్యనభ్యసించిన పెద్దమారూర్ ప్రభుత్వ పాఠశాలను అలాగే కొందూరు, సింగోటం గ్రామాల ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధా లుగా మౌలిక సదుపాయాలను కల్పించి మోడల్ స్కూల్ మాదిరిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నా మన్నారు. అనంతరం కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం, పెంట్లవెల్లి మండల పరిధిలోనే కొందూరు గ్రామాల పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలు సంపాదించినదంతా కూడా చదువుల పేర వేల రూపాయలు ఫీజులు కడుతూ కార్పొరేట్ విద్యవైపు వెళ్తున్నారని అదేస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో వసతులు ఉంటే ఇక్కడే ఉండి చదువుకునేందుకు ప్రయత్నిస్తారని అందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిం చేందుకు కృషి చేస్తానని తన నిధులన్ని కూడా పాఠశాలల అభివృద్ధికి ఖర్చు పెడతానని స్పష్టం చేశారు.గురుకుల పాఠశాలల సీట్ల కోసం ఏ రకంగానైతే ప్రయత్నిస్తున్నారో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో సీట్ల కోసం ఎగబడే విధంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని విద్యార్థులను ఉదయం 7 గం.లకే పాఠశాలలకు వచ్చే విధంగా ఆ సమయంలో విద్యార్థులను చదివించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేస్తామని, సాయంత్రం స్కూలు వదిలిన వెంటనే క్రీడలు, ఆటపాటలు వివిధ కళలను విద్యార్థులకు నేర్పించేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో అందరిని భాగస్వామ్యం చేస్తామని స్వచ్ఛంద సంస్థలను, ఎన్నారైలను వివిధ వర్గాలను కలుపుకునిఅభివృద్ధి పరుస్తామని ఈ నాలుగు పాఠశాలలే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడిం చారు. అనంతరం సంబంధిత పాఠశాలల, పిఆర్ అధికారులతో నాలుగు పాఠశాలలో తక్షణమే తీసుకోవాల్సి న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలలో కావలసిన పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని వీలైనంత ఎక్కువ మంది విద్యా ర్థులను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వారితో పాటు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరా ధర్మతేజ,ఆయా మండల, గ్రామ, నాయ కులు ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, కృష్ణప్రసాద్ యాదవ్, కొత్త కళ్యాణ్‌రావు, బీచుపల్లి యాదవ్, చిదంబర్‌రెడ్డి, రంజిత్‌కుమార్, శేఖర్ యాదవ్, సురెందర్ సింగ్, వెంకటస్వామి, హను మంతునాయక్,నాగరాజు, రహీం,పాషా, నల్లపోతుల గోపాల్, నర్సింహయాదవ్, ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.





పాఠశాలలను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి



మాట్లాడుతున్న ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

## భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రిటర్నింగ్ అధికారి,జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే19 ప్రభాతవార్త:** ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఉన్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి జి.రవినాయక్ అన్నారు. ఆదివారం పాలమూరు యూనివర్సిటీ వివిధ విభాగాల భవనాల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించిన ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీస్ భద్రతను, సిసి కెమెరాల పనితీరును, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత కట్టు దిట్టంగా ఉండాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలను, సిసి కెమెరాల పనితీరు, భద్రతా ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారి రవినాయక్ పరిశీలించారు.



స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ రవినాయక్

## ఆత్మకూరు చెరువులో బయటపడ్డ క్యాట్ ఫిష్

● లబోదిబోమంటున్న మత్స్యకారులు

**ఆత్మకూరు మే19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువులో ఆదివారం రోజు మత్స్యకారులు చేపలు పట్టేందుకు వలలు వేయడంతో వలలకు సాధారణ చేపలకు బదులుగా క్యాట్ ఫిష్ లభ్యం కావడంతో ఒక్క సారిగా ఆత్మకూరు పట్టణానికి చెందిన మత్స్య కార్మికులు లబోదిబోమంటున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువులో మత్స్య కార్మికులు వానాకాలం ప్రారంభం నుంచి ఇతర ప్రాంతాల నుంచి చేప పిల్లలు కొనుగోలు చేసి చెరువులో వదలడం అనంతరం ఏప్రిల్ మే జూన్ మసాలలో పెద్ద ఎత్తున చేపలు పట్టు కోవడం ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకోవడం అలవాటుగా మారింది కానీ ప్రస్తుతం మాత్రం ఆదివారం రోజు ఆత్మకూర్ మత్స్యకార్మికులు పెద్ద ఎత్తున చేపలు పట్టేందుకు చెరువులో వలలు వేయడంతో క్యాట్ ఫిష్ బయటపడగా కార్మికులు ఒక్క సారిగా లబోదిబోమంటూ తాము వదిలిన చేప పిల్లల అన్నింటిని కూడా క్యాట్ ఫిష్ తినేయడంతో తమ బ్రతుకులు దుర్భరంగా మారునున్నాయని కార్మికులు వాపోతున్నారు చెరువులో లభ్యమైన క్యాట్ ఫిష్ చేపల గూర్చి ఆత్మకూర్ మస్స్య పరిశ్రామిక సంఘం అధ్యక్షులు అశ్విని కుమార్ తో వివరణ కోరగా గడచిన మూడు సంవత్సరాలుగా మఖ్తల్ మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో ఇతర ప్రాంతాలకు చెందిన వారు ప్రత్యేకంగా క్యాట్ ఫిష్ పెంచడంతో అక్కడి నుండి వర్షాకాలం సీజన్లో క్యాట్ ఫిష్ వరదల్లో కొట్టుకు వచ్చి ఆత్మకూర్ పరమేశ్వరి స్వామి చెరువులో వేయడంతో తాము వదిలిన చేప పిల్లల నీటిని కూడా ఆహారంగా తీసుకోవడంతో తమకుగత సంవత్సరంనుండికూడా నష్టాలుఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఏది ఏమైనప్పటికి క్యాట్ ఫిష్ బయటపడటంతో గత కొన్ని రోజులుగా పరమేశ్వర స్వామి చెరువులోలభ్యమైన చేపలను తిన్న పలువురు ఆశ్చర్యానికి లోనవుతున్నారు ప్రస్తుతం ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువులో నీరు సమృద్ధిగా లేకపోవడం చేత చెరువులో విషప్రయోగం చేసి క్యాట్ ఫిష్ చేపటన్నింటిని కూడా చంపివేసి ఎందుకు ప్రణాళికలు సిద్ధంచేసుకుంటున్నామని కార్మిక సంఘంఅధ్యక్షులు అశ్విని కుమార్ తెలిపారు ఆదివారం రోజులభ్యమై నటువంటి క్యాట్‌ఫిష్ మూలంగామత్స్య కార్మికులు తీవ్రంగా నష్టపోయినా విషయాన్ని ప్రభుత్వం గుర్తించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువులో లభ్యమైనటువంటి క్యాట్ ఫిష్

## గద్వాల పట్టణంలో పడకేసిన పాలన

● పట్టించుకోని పాలకులు, అధికారులు



గద్వాల్ జిల్లా కేంద్రంలోని నిలిచిన వర్షపు నీరు, ఇసుక మెటలు



**గద్వాల ప్రతినిధి మే 19 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలో పాలన వ్యవస్థ పడకేసిందని పాలకులకు, అధికారులకు మధ్యన సమన్వయం లోపం కారణంగా భేదాబీ ప్రాయాలు ఏర్పడి పాలన వ్యవస్థ దెబ్బతిన్నదని పట్టణ ప్రజలు అంటున్నారు. మున్సిపల్ పాలకుల మాటను మున్సిపల్ సిబ్బంది పెడచెవిన పెడుతున్నారని కౌన్సిలర్‌లు ఆవేదనా వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం విషయంలో అటుపాలకులు, ఇటు అధికా రులు ఇద్దరు విఫలం అయ్యారని పట్టణ ప్రజలు అంటున్నారు. జిల్లా కేంద్రంలో సమస్య లు తిష్ట వేసి ఉన్నాయని ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోని పరి ష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గద్వాల పట్టణంలో రోడ్లపైన ఎక్కడపడితే అక్కడ వర్షపు నీరు నిలిచిపోవడంతో పాదాచారులు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా వర్షపు ద్వారా మట్టి వచ్చిరోడ్లపై నిలిచి ఉండడంతో వాహనాలు జారీ కింద పడుతున్నాయని, ప్రయాణికులకు దెబ్బలు తగులుతున్నాయని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పట్టణ ప్రజలు ఆవేదన చేస్తున్నారు. వర్షపు నీటి మట్టితో బైక్‌లు స్కిడ్ అదుపు తప్పి కింద పడుతున్నాయి. మట్టిని, నీటిని క్లీన్ చేయాలని పట్టణ ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా వర్షాల కారణంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ నుంచి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లే దారి, కృష్ణవేణి చౌక్ నుంచి నది అగ్రహం కు వెళ్లే దారి వర్షాల కారణంగా మట్టి రోడ్డు పైకి చేరుతుంది. వర్షం బంధు అయిన తర్వాత వర్షపు నీటి వలన రోడ్డు పైకి వచ్చిన మట్టి వలన బైకులు బురద మట్టికి అదుపుతప్పి క్రింద పడుతున్నాయి. కావున మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ ఇట్టి విషయంపై చర్యలు చేపట్టి వాహనదారులకు పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటిని క్లియర్ చేసి మట్టిని రోడ్డు పై నుంచి తీసివేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఆదర్శప్రాయుడు సుందరయ్య

◆ పుచ్చలపల్లి సుందరయ్య ధన్యజీవి ◆ మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే19 ప్రభాతవార్త:** పుచ్చలపల్లి సుందరయ్య అందరికి ఆదర్శప్రాయుడని, ఆయన బాటలోనే ముందుకు సాగుదామని మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ పిలుపునిచ్చారు. సిఐటియ మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ బాలకృష్ణయ్యగౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం జరిగిన క్రీడల్లో గెలుపొందిన వారికి, ఆటలలో పాల్గొన్న వారందరికి మొదటి,ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్రమైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శప్రాయమైన జీవితం సమాజానికి అంకితం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య ధన్యజీవి అని కొనియాడారు.ప్రత్యేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి స్వయంగా పోరాటంలో పాల్గొన్న మహానేతని కొనియాడారు. ప్రముఖ అభ్యుదయవేత్త పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్ధన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మొదటి ప్రధాన కార్యదర్శిగాను, మొదటి ప్రత్యక్ష నాయకుడు గాను భారతదేశానికి సేవలందించిన ధన్యజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ప్రత్యేకంగా దక్షిణ భారతదేశంలో పార్టీ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్‌లో నదీ జలాల విషయంలోనూ సమగ్ర భూ పంపిణీ విషయంలోనూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారాజ్యం అనే నినాదంతో 17 ఏళ్లపాటు ప్రజాప్రతినిధి అనేక సేవలు చేసిన మహాయోధుడు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో అమ్రాబాద్ అడవుల్లోనూ ఆయన స్వయంగా దళాలను కలుసుకున్న మహానేత అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కిల్లీ గోపాల్, జిల్లా సీనియర్ నాయకులు ఆర్. రామ్‌రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ బాలకృష్ణయ్యగౌడ్ జిల్లాలో చేసిన అనేక పోరాటాలు ఉద్యమాలు. జిల్లాలో అధికార పక్షాన్ని నిలదీసి ప్రజా సమస్యల పరిష్కారం కోసంకృషి చేశారని ఆయన పేరిటబాలకృష్ణయ్యగౌడ్ ట్రస్టు పేరుతో రెగ్యులర్‌గా కార్యక్రమాలు నిర్వహించాలని పేదలు నివసించే బస్తీల్లోసాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు బాల బాలికలను క్రీడల్లో ప్రోత్సహించడం మహిళలకు కుట్టు మిషన్ తదితర కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పేరుతో ప్రజల్లో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ట్రస్టుకు అందరి సహకారం ఇవ్వాలని వారు కోరారు. ఇందులో సిపిఎం టౌన్ కార్యదర్శి చంద్రకాంత్, రాజ్‌కుమార్,భరత్, మహిళా సంఘం నాయకులు వి.పద్మ సుశీల, బాలమణి,జగ్జీవన్ నగర్ కాలనీ, అధ్యక్షులు లక్ష్మణ్, వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు కొత్వాల్, జనార్ధన్, ప్రముఖ న్యాయవాది డి. నరసింహ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు



మాట్లాడుతున్న ఒబేదుల్లా కొత్వాల్



బహుమతులు అందుకున్న చిన్నారులు

## భూత్పూర్ బీసీ కాలనీని పట్టించుకోరా..?!

● గుంతలమయమైన మట్టిరోడ్లు.. చినుకుపడితే చిత్తడే..

● పందుల స్వైరవిహారం.. సర్వరోగాలకాస్కారం

**భూత్పూర్,మే 19,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉండి,జాతీయ రహదారి-44కు ఆనుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా రూపాంతరం చెంది, పట్నవాసంగా వెలు గొందుతున్న భూత్పూర్ మున్సిపాలిటీలోని తొమ్మిదోవార్డు బీసీ కాలనీ పూర్తిస్థాయిలో బీటీ రోడ్లకు నోచుకోక, గుంతల మయమైన మట్టిరోడ్లతో సతమతమవుతూ.పందుల స్వైరవిహారంతో బేజారౌతూ, తరచూ రోగాలబారిన పడుతూ కాలనీ వాసులతో పాటు చూపరులకు ఏరిపారేసి నట్లుగా దర్శనమిస్తోంది. మున్సిపాలిటీలోని పది వార్డులలో అన్ని వార్డులలో బీటీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు,మిరుమిట్లుగొలిపే ఫ్లడ్‌లైట్లతో పట్టణ వాతావరణాన్ని తలపిస్తుంటే తొమ్మిదోవార్డు బీసీ కాలనీ మాత్రం గుంతలమయమైన రోడ్లతో,చినుకు పడితే చిత్తడిగా మారి,చీకటైతే చాలు దారి తెన్ను తెలియకుండా దేవుడి మీద భారం వేసి కాలినడకన నడుస్తూ ఇళ్లకు చేరే పరిస్థితేర్పడిందని పలువురు కాలనీవాసులు వాపోతున్నారు. పట్టణం లోని అన్ని వార్డులు అన్ని హంగులతో విరాజిల్లుతుంటే బీసీకాలనీ తొమ్మిదోవార్డు మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాలనీ వాసులు పెదవి విరుస్తున్నారు.రోడ్ల దుస్థితి, మురుగుకాల్వల పరిస్థితిలా ఉంటే వీటికి తోడు పందుల స్వైర విహారం కాలనీ వాసులకు మరింత బేజారును కల్గిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు.అసలే అరకొర సౌకర్యాలతో సతమతమయ్యే తమకు ఈ పందులు లేనిపోని రోగాల బారిన పడేస్తున్నాయని పలువురు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సంబంధిత మున్సిపల్ అధికారులు తమ కాలనీపై కనికరం చూపి కాలనీలో రోడ్లు, మురుగు కాల్వల మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలని బీసీ కాలనీవాసులు కోరుతున్నారు.



చినుకు పడితే చిత్తడిచిత్తడిగా మారిన బీసీకాలనీ ఇంటర్నల్ రోడ్డు



కాలనీలో రోడ్లపై స్వైరవిహారం చేస్తున్న పందులు

## ఎనిమిదిమంది అరెస్ట్..

● శ్రీకాంత్‌ను హత్య చేసిన నిందితులు అరెస్ట్

● పరారీలో మరో ఇద్దరు నిందితులు

● వివరాలు వెల్లడించిన సీఐ గాంధీనాయక్



నిందితులను ప్రవేశపెట్టిన పోలీసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే19, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బండమీదిపల్లి వద్ద ఉన్న సాయి మల్లికార్జున వైన్స్‌వద్దకు గతనెల 25న అడ్డాకుల మండలం బలీదుపల్లికి చెందిన శ్రీకాంత్ మందుకోసం వచ్చాడు. ఈక్రమంలో మందులేదంటూ శ్రీకాంత్‌ను దబాయించడమే కాకుండా నిర్వాహకులు అందరు కలిసి చితకబాదడంతో తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో అడ్మిట్ చేయగాచికిత్స పొందుతూ ఈనెల14న మృతి చెందాడు. వైన్ యజమానులు విచక్షణా రహితంగా అందరు కలిసి కొట్టడడంతోనే తన కొడుకు మృతిచెందాడని శ్రీకాంత్ తల్లి వెంకటేశ్వరమ్మ మహబూబ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమేరకు 10మందిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలు పెట్టిన పోలీసులు ఆదివారం ఎనిమిది మందని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు చింతపల్లి రవికుమార్ రెడ్డి, అరున్‌కుమార్ రెడ్డి, రాకేష్, కోట్లప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శివశంకర్, కృష్ణారెడ్డి(అరుణ్‌కుమార్‌రెడ్డి తండ్రి),పిక్కిలి వెంకటేశ్,చెన్నమ్మ (స్వీపర్), గంగోలి చంద్రప్రకాశ్‌గౌడ్, రఘుపతిరెడ్డి పది మందిపై కేసు నమోదు చేయగా ఇద్దరు రఘుపతిరెడ్డి,శివశంకర్ పరారీలో ఉన్నట్లు సీఐ గాంధీనాయక్ తెలిపారు. సెక్షన్ 342,302 కింద కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని జుడిసియల్ కస్టడీకి పంపించనున్నట్లు సీఐ వెల్లడించారు. వైన్ షాప్ వద్ద చిన్న గొడవతో ప్రారంభమై హత్య చేసే వరకు దారితీసిందని పేర్కొన్నారు. సాయి మల్లికార్జున వైన్ షాప్‌ను సీజ్ చేయడం అనేది తమ పరిధిలో లేదని, అది ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉంటుందని సీఐ వెల్లడించారు. అయితే శ్రీకాంత్ చనిపోయిన వెంటనే నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ తల్లికి మద్దతుగా బీసీ సంఘాలు, మానవ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునివ్వడంతో పోలీసులు చాలెంజ్‌గా తీసుకొని ఐదు రోజుల్లోనే నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## క్రీడల్లో రాణించాలి

● ఏకాగ్రతతో విజయం తథ్యం

● మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్



క్రికెట్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 19 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలని, ఏకాగ్రతతో విజయతీరాలను చేరుకోవచ్చని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని భగీరథ కాలనీలో పొవిలియన్ క్రికెట్ క్లబ్ క్రికెట్ నెట్‌ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ మనము క్రికెట్ దేవుడిగా కొలుస్తున్న సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లీ ఇద్దరు మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారే. ఐనప్పటికి ఆటపై సచిన్‌కు ఉన్న ఏకాగ్రత వల్ల నేడు మనందరికీ ఆదర్శ ప్రాయుడిగా నిలిచాడని చెప్పారు. గతంలో తల్లిదండ్రులు ఆటలకు సుముఖత చూపలేకపోయారని, కానీ ప్రస్తుత తరం ఆటలకు సుముఖత చూపుతున్నారని మీరంతా ఏకాగ్రతతో విజయం వైపుగా ముందుకెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదయ్య, రఘు, దిలీప్, రాజు, జహంగీర్, భారత్, మహేష్, పాషా, నవాజ్ ఇతర యువత పాల్గొన్నారు.



# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలి**




కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి మే 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అలగానిపాడు గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించి కుటుంబ సభ్యులు తన పేరును పట్టుకతో సుందర రామ్ రెడ్డి పేరు పెడితే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందయ్యగా మార్చుకున్నా మహా మేధావి సుందరయ్య 16 సంవత్సరాలు ఉన్న తన అక్కను 42 సంవత్సరాలు వున్నా వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేయడానికి వారి కుటుంబ సభ్యులు నిర్ణయిస్తే చిన్న వయసులోనే వ్యతిరేకించడం జరిగింది అయినా పెళ్లి జరిగిపోయింది తర్వాత వారి తానే ఉండి పై చదువును కొనసాగించాడు వారి బావ సుందరయ్య లాగా చదవాలని చెప్పేవారు వాలా తమ్ముడు విషయంలో కలతలు రావటం ద్వారా దూరంగా వున్నారు. పై చదువుల కోసం వెళ్లిన దగ్గర పుస్తకాలను చరిత్రలు చాలా చదివేవారు , సుందరయ్య గ్రామంలో కుల వివక్ష లేకుండా గ్రామ మొత్తాన్ని పంక్తి భోజనాలు పెట్టి అందరి కలిసి తినాలి కుల వర్గం తేడాలు లేకుండా ఉండాలి అని సుందరయ్య అనుకుంటే వారి బంధువులు అంటారని వారికి మనతో సమానంగా కూర్చో పెడతావా అంటూ భోజనం మొత్తం పశువుల కాల్రకింద వేసి తొకిస్తారు సుందరయ్య అప్పుడు నిరాహార దీక్షకు ఐదు రోజులు కూర్చున్నారు. ఎవరైతే పాడవేశారో వాలే మళ్ళీ వారికి భోజనం వండిపెట్టారు ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు నడిపినటువంటి వ్యక్తి ఇందిర గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఆమె దగ్గరికి వెళ్లి సుందరయ్య కుల స్తరంట అని ఆమెతో చెప్పారు ఒకే ఇప్పుడైనా కలవమని చెప్పింది అక్కడ ఉండి అడిగింది కూడా సుందరయ్య ఆమె తనని కూర్చో బెట్టి మర్యాదలు చేసి మాట్లాడం జరిగింది కామ్రేడ్స్ సుందరయ్య పార్లమెంటు ఎన్నికైన తర్వాత సైకిల్ మీదనే పార్లమెంటుకు వెళ్లి ప్రజా సమస్యలపై మొదట ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంటుకు వెళ్లి ప్రజా సమస్యలపై మొదట ప్రతిపక్ష నాయకుడుగా పార్లమెంటులో మాట్లాడే వ్యక్తి తన జీవిత భాగస్వామి అయినా లీలాసుందరయ్యని పెళ్లికి ముందే పిల్లలు కాకుండా ఆపరేషన్ చేయించుకోవాలని చెప్పి పెళ్లి చేసుకుని పేద ప్రజలే నా పిల్లలు అనుకున్నారు ప్రతి ఒక్క తల్లి పిల్లలతో అమ్మ అని అనిపించుకోవాలి అనుకుంటుంది కానీ ప్రజలనే పిల్లలుగా భావించిన త్యాగమూర్తి లీలా సుందరయ్య పేదల భూమి పంచడం కోసం కుటుంబ పర్యంగా వచ్చిన ఆస్తిని పేదలకు పంచడం జరిగింది కామ్రేడ్ సుందరయ్య ఆదర్శ జీవితం గడిపాడు దక్షిణ భారతదేశంలో భారత కమ్యూనిష్టు పార్టీ మార్క్సిస్టు పార్టీని విస్తరించడంలో ఎంతో కృషి చేయడం జరిగింది అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు ఉండి నిజాంకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపాడు కావున సిపిఎం పార్టీ కార్యకర్తల సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సెక్రెటేరియట్ నెంబర్ బాల్‌రెడ్డి, ఏలక్ష్మి,కృష్ణయ్య, దేవేందర్, ఉమా, సాయిలీల, సువర్ణ, కవిత , సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత మే 19 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తూ అమరుడైన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు బి. వెంకటేష్, ఆన్.ఎన్ రమేష్ అన్నారు. ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండులో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కామ్రేడ్ పుచ్చలపల్లిసుందరయ్య కుల వివక్షతకు, భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అనివారు అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ప్రజల పక్షాన విజయం సాధించి పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి ప్రజల తరఫున సమస్యల పై ప్రశ్నించే గొంతుక పుచ్చలపల్లి సుందరయ్య అని వారన్నారు. గ్రామాలలో కుల మతా భేదాలు లేకుండా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి గ్రామంలో ప్రజలను చైతన్యం చేసిన ఆదర్శమూర్తి అని వారు ఆయన సేవలను కొనియాడారు. అలాగే దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని తెలంగాణ సాయుధ పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య ముందుండి పోరాటాలు నిర్వహించి పేదలకు వేలాది ఎకరాలు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని ఆయన అన్నారు.కమ్యూనిస్టులు తెలంగాణసాయుధ పోరాట స్ఫూర్తితో పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ఉద్యమాలుకున్న సాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, బుచ్చన్న, శ్యాం సుందర్,సుజ్ఞానం,రాఘవేంద్ర,తిరుమలశ్రీను,శేఖర్,అంజి పాల్గొన్నారు.

## 20న విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గద్వాల ప్రతినిధి మే19 ప్రభాతవార్త:** సోమవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడిఈ రమేశ్ తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించగలరని ఆయన అన్నారు. 132/33కెవి ఎస్ఎస్ గద్వాల్ సబ్‌స్టేషన్ నుండి వెళ్లు 33కెవి గద్వాల్ ఓల్డ్ మరియు 33 కెవి మర్లబీడు మరియు కేటి దొడ్డి మండల పరిధిలోని 33 కెవి వెంకటాపురం ఫీడర్‌లకు పియంఐ ప్రతి వర్షాకాలం ముందు చేయవలసిన విద్యుత్ లైన్ను మరమ్మత్తులు, కొత్త లైన్ లాగుట చెట్లు కొమ్మలు తొలగించు పనులు చేపడుతున్నందువలన, గద్వాల్ టౌన్ పరిధిలోని డ్యాం రోడ్డులో ఉన్న 33/11కెవి వెంకటాపురం ఇరికిచేడు సబ్‌స్టేషన్‌కు ఉదయం7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలియజే స్తున్నాం. పైన చెప్పిన సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలకు సరఫరా ఉండదు కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరు.

## టెట్‌తో సంబంధం లేకుండా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

**ఎస్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ల సుదర్శన్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ల సుదర్శన్

**ఉప్పునుంతల, మే19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టెట్‌తో సంబంధం లేకుండా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ల సుదర్శన్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ఉపాధ్యాయులకు టెట్ సంబంధం లేకుండా బదిలీలు, పదోన్నతులు కల్పిస్తూ పాత షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని ఆయన అన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డిఎలను ప్రకటించి వాటి బకాయిలను ఏకకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సిని 40 శాతం ఫిట్‌మెంట్‌తో త్వరలో ప్రకటించాలని అన్నారు. మార్చి నెల నుంచి పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులకు రావాల్సిన గ్రాట్యుటీ, కమ్యూనికేషన్, జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ బకాయిలను సకాలంలో చెల్లించాలని అన్నారు. అదే విధంగా గతంలో ప్రకటించిన పిఆర్సీ బకాయిలను, డిఎ బకాయిలను, పెండింగ్ బిల్లులను, మెడికల్ రియాంబర్స్‌మెంట్స్,సరెండర్ లీవ్స్, జడ్పీ జిపిఎఫ్ వార్డు ఫైనాన్స్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులు మురళి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొత్త శ్రీధర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల సతీష్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, ఫైనాన్స్ కమిటి మెంబర్ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

## విజయవంతమైన ఖత్నా క్యాంపు



ఖత్నా క్యాంపులో పాల్గొన్న నాయకులు

**కొత్తకోట మే19 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం ఆమీనుల్ మిస్కీన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ ఉచిత ఖాత్న (సున్తీ) క్యాంపు విజయవంతంగా ముగిసింది. క్యూఆర్ ఫంక్షన్ హాల్ లో డా.తౌఫిక్ ఇమామ్,డా.మహమ్మద్,ముజీబ్, సిబ్బందితో కలిసి ఈ ఖత్నా ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా అమీనుల్ మెస్కిన్ ట్రస్ట్ అధ్యక్షులు ఎమ్ఎ హఫీజ్ మాట్లాడుతూ ఈ ఖత్నా క్యాంపు ఖర్చును అమీనుల్ మెస్కిన్ ట్రస్ట్ భరిస్తూ కులమతలకు అతీతంగా 120 మంది పిల్లలకు సున్తీ ఖర్చును సుమారు 6 లక్షల వరకు ట్రస్ట్ భరిస్తుందని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి నిరుపేదలకు ఎడ్యుకేషన్ హెల్త్ మెడికల్ వివాహాలకు సేవలు అందిస్తుందని తెలిపారు. ట్రస్ట్ కార్యక్రమాలలో అధ్యక్షులు మాజీ అమీనుల్ మేస్కిన్ ట్రస్ట్ అధ్యక్షులు అబ్దుల్లాతీఫ్, అబ్దుల్ గఫార్, ఫయాజ్ అలీ, జావీద్ అలీ ఎంతో కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మౌలానా ఖాజిషఫీ, ఆఫీస్ కమల్ రెహమాన్,ఖాద్రియ మస్జిద్ మౌలానా ఇలియాన్ రాశది ఐఎన్‌సి కొత్తకోట మైనార్టీ టౌన్ అధ్యక్షులు ఎజజ్ అలి, వనపర్తి జిల్లా ఎంఐఎం అధ్యక్షులు రహీం, కొత్తకోట టౌన్ అధ్యక్షులు ఖదీర్ ఖాన్ , ముజీబ్, పజిల్ అలీ, అజహర్ అలీ,ఫహిం, ఖదీర్, ఫిరోజ్, అలీమ్, నయం, మోహిత్, అబ్దుల్ వాహెద్, అసద్,హిదయత్,శాలి,పర్వేజ్ అలి,నజ్జు, మోయిస్, యూన్యూస్, ఖలీల్, వహీద్ అలి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్‌కు సహకరించిన సభ్యులందరికి అధ్యక్షులు ఎమ్ఎ హఫీజ్ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన జిల్లా విద్యాధికారి



**వీపనగండ్ల మే 19 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాలలను వనపర్తి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు పరిశీలించారు ఆదివారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన టాయిలెట్, వాటర్ సంపు, ఎలక్ట్రిసిటీ, మైనర్ వర్క్ పరిశీలించడానికి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, జిల్లా సెక్టోరియల్ అధికారి యుగేం దర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీపనగండ్ల మండలంలోని 18 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలలు (ఎఎపిసి) ఎంపిక చేయడం జరిగింది అని అన్నారు. ఎంపిక బడిన పాఠ శాలలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు బడులు చర్చి లోపల ఈ పనులు పూర్తి చేయా లని ఆయన ఈ సందర్భంగా మండల ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ కు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డికి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లలితమ్మ, సిఆర్‌పి వెంకటేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు

**ఇటిక్యాల,మే 19 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదీ ముగిసిన అనంతరం అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అలాగే గ్రామాలలోని ప్రజలకు తాగు నీటి ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ అన్నారు. వేసవి కాలంలో మండల పరిధిలోని దువాసిపల్లి గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులనుతొలగించేందుకు గాను ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వం 1 లక్షా 50 వేల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించగా మంచినీటి బోరు వేయడం దానికి మోటార్ ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ఇచ్చి ఆదివారం కొత్త బోర్ మోటార్ ద్వారా నీటినిపారించి పరిశీలించారు. అంతేకాక మండలంలోని పలు గ్రామాలలో కూడా తాగునీటి కోసం ప్రత్యేక నిధులు కేటాయించం జరిగిందన్నారు. వీరివెంట గ్రామ కాంగ్రెస్ నాయకుడు హుస్సేన్, గ్రామ ప్రజలు ఉన్నారు.



దువ్వాసిపల్లిలో తాగునీటి బోరును ప్రారంభించి నీటిని పరిశీలిస్తున్న దృశ్యం

## బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం



**అయిజ మే19 ప్రభాతవార్త:** పట్టణంలోని బ్రిడ్జ పనులు పూర్తి అయ్యేంత వరకు మా పోరాట మాగదని అచలపక్ష నాయకులు పేర్కొన్నారు ఇందులో భాగంగా ఆదివారం అచల పక్ష నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా పట్టణంలోని పెద్ద వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి మరోసారి ఈ సమావేశంలో నిర్వహిస్తున్నామని దీంతో అచలపక్ష కమిటీ ఆందోళన చేపట్టిన తర్వాత కరెంట్ పోల్స్ పాతడం జరిగిందని, అప్రోచ్ రోడ్డు పనులు చేయడానికి పూనుకున్నా వేగవంతంగా పూర్తి చేయకపోతే వానాకాలంలో వచ్చే సమస్యలు దృష్టిలో పెట్టుకొని అధికారుల అప్రమత్తం కావాలని కోరారు.అధికారులపై, కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకొస్తేనే పనులు జరుగుతున్నాయని, ఒత్తిడి తగ్గించరాదని,కమిటి అభిప్రాయ పడింది.అధికారులు,స్పందించక పోవడం వల్లే అచల పక్ష కమిటీ ఏర్పాటు అయిందని, ఈ అచలపక్ష కమిటీ ద్వారానే ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేయా లని ,పార్టీలకతీతంగా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అయిజ బ్రిడ్జితో పాటు, అయిజలో డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేయాలిన కమిటీ అభిప్రాయపడింది. ముఖ్యంగా పులికల్ రోడ్డు కొరకు కూడా పోరాడాలని అచలపక్ష కమిటీ తీర్మానించారు. మండల అచల పక్ష కమిటీ, పట్టణ కమిటి ఎన్నిక తర్వాత గ్రామ కమిటీలు వేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## రెండు దశాబ్దాల అపూర్వ కలయిక

**పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో బిఆర్ఆర్ కళాశాల 2001-04 డిగ్రీ బ్యాచ్ తమ వంతుగా కళాశాల అభివృద్ధికి సహకరిస్తామంటూ తీర్మానం**



డిగ్రీ కళాశాలలో సమావేశమైన 2001-04 బ్యాచ్ విద్యార్థులు

**జడ్చర్ల,మే19 ప్రభాతవార్త:** స్థానిక డా.బూర్గుల రామకృష్ణరావు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో 2001-2004లో డిగ్రీ పూర్తి చేసుకున్న బికామ్ విద్యార్థులు 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రోజు కళాశాలలో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. సుమారు 35 మంది పూర్వ విద్యార్థులు కళాశాలలోని అలుమ్ని అసోసియేషన్ గదిలో సమావేశం ఏర్పాటు చేసుకుని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాడు తాము కూర్చున్న తరగతి గదులు, కళాశాల ప్రాంగణం అంతా కలియ తిరిగి సంతోషపడ్డారు. అప్పట్లో తాము చేసిన అల్లరి, తాము చదువుకున్న ప్రదేశాలు అన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తాము ఏయే రంగాల్లో స్థిరపడ్డామో ఒకరికొకరు తెలుసుకున్నారు.భవిష్యత్తులో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే సహాయం చేసుకోవాలనుకున్నారు. వారికి చదువు చెప్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. తాము చదువుకున్నప్పటికి ఇప్పటికి కళాశాల ఎంతో అభివృద్ధి చెందిందని అభివృద్ధికి కృషి చేసిన అధ్యాపకులను స్మరించుకున్నారు.ఈ సమావేశానికి అందుబాటులో ఉన్న డా.సదాశివయ్యను ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల్లో ప్రస్తుత ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ నేతృత్వంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో వివరించారు. ఈ అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర అమోఘమన్నారు. అనంతరం డా. సదాశివయ్యను పూర్వ విద్యార్థులను సన్మానించారు. అనంతరం కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించి ప్రతి ఒక్కరు ఒక అశోక మొక్క నాటారు. గార్డెన్‌కు అనుబంధంగా ఉన్న బయో డైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిశోధకులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పరిసర ప్రాంతాల్లో రక్షించిన పాములను గురించి సదాశివయ్య వివరించారు. పూర్వ విద్యార్థులు కళాశాల లోనే సమావేశం కావటం ఇదే మొదటిసారి అని సదాశివయ్య తెలిపారు. భవిష్యత్తులో కళాశాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో జగదీశ్వర్‌రెడ్డి, హరికుమార్, రంజిత్‌కుమార్‌గౌడ్, రామచంద్రయ్య, జగదీష్ సింగ్ ,విజేంద్రచారి, శంకర్, కిశోర్, బాలరాజు, భాగ్యలక్ష్మి, పుష్పలత, నీలవేణి, కవిత, శివలీలా, సరిత తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో మొక్క నాటుతున్న పూర్వ విద్యార్థులు

## డా.లావణ్య ఆయుర్వేదిక్ చారిటబుల్ ట్రస్టు ద్వారా మందుల పంపిణీ



మందులు పంపిణీ చేస్తున్న డా. లావణ్య

**మహబూబ్‌నగర్,మే 19 ప్రభాతవార్త :** డా.లావణ్య ఆయుర్వేదిక్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆదివారం మూసాపేట మండల కేంద్రంలో ముక్తదీర్ బాబా అనే పేషంట్‌కు ఆయుర్వేదిక్ మందులను పంపిణీ చేసినట్లు ట్రస్టు నిర్వాహకులు డా. లావణ్య తెలిపారు. 5 నెలల నుంచి పక్షపాతంతో ముక్తదీర్ బాబా బాధపడుతున్న విషయం తెలుసుకుని తమ ట్రస్టు ద్వారా గత నెలలో ఈ పేషంట్‌కు ఆయుర్వేదిక్ మందులను ఇవ్వడం జరిగిందని అతను పక్షవాతంతో బాధపడుతూ అతనికి ఎవరు కుటుంబ సభ్యులు లేరని ఆర్థికంగా చాలా బీద పరిస్థితిలో ఉన్న అతనికి తమ ట్రస్టు ద్వారా ఇచ్చిన ఆయుర్వేదిక్ మందుల ద్వారా అతను చాలా వరకు కోలుకొని, మాటలు కూడా అర్థమయ్యే విధంగా మాట్లాడుతున్నాడని, నడవడం కూడా చేస్తున్నాడని తమ ట్రస్టు ద్వారా చేసిన ఈ పనులకు మేము సంతోషంగా ఉన్నామని డా. లావణ్య తెలిపారు. తమ ట్రస్టు ద్వారా నిరుపేదలైన, కుటుంబాల నుంచి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి ఎలాంటి సహాయం అందకుండా ఉన్న వారిని గుర్తించి, ఎవరైతే ఆయుర్వేదిక్ మందులను తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే వాళ్లకు తమ వంతుగా సహాయం సేవలను చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల మాజీ జడ్పీటిసి రామన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి శెట్టిశేఖర్, ఎంపిటిసి గోవర్దన్, జానంపేట ప్రతాపరెడ్డి, గడ్డం మహెందర్, తిరుపతయ్యగౌడ్, కండక్టర్ నారాయణ, అడ్డాకుల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**అడ్డాకుల,మే 19 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ యాదవ్ ఇటీవల మహబూబ్‌నగర్ సాయి మల్లికార్జున వైన్స్ యజమానుల దాడిలో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం బలీదుపల్లి గ్రామానికి వెళ్లి శ్రీకాంత్ యాదవ్ తల్లిదండ్రులను వెంకటేష్, వెంకటేశ్వరమ్మ పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. న్యాయపరంగా పోరాడి నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ ఎంపిపి దయాకర్, పెద్దమందడి మండల పార్టీ అధ్యక్షులు వేణుయాదవ్, మలక్ సురేష్, మహేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం బిసి జనాభా గణన చేపట్టాలి

**● బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకోపోగు రాంబాబు**



**ఇటిక్యాల,మే 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా బిసి జనాభా గణన చేయాలని జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిసిలుపూర్తిగా నష్టపో యారని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకెపోగు రాంబాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణలు చేసిందని సవరణలో భాగంగా బిసిల రిజర్వేషన్లను 34శాతం నుంచి 23 శాతంకు తగ్గించి బిసిలకు పూర్తిగా అన్యా యం చేయడం జరిగిందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూ రితంగా వ్యవహరించి బిసిలను పూర్తిగా అణిచివేసిందని అలాగే రిజర్వే షన్లను తగ్గించడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలు పూర్తిగా నష్టపో యారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందుగా బిసిల జనాభా గణన చేయాలనిడిమాండ్ చేశారు. కుల గణన అనంతరం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని, ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేవారు. లేని పక్షంలో బిసిలు పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి బిసి జనాభా గణన చేయకుండా, రిజర్వేషన్లను పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తే బహుజన్ సమాజనపార్టీ ఆధ్వర్యంలోబిసి సామాజిక వర్గప్రజలకు మద్దతుగా పోరాటా లు చేస్తామని జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు రాంబాబు హెచ్చరించారు.

## నిఖా వేడుకలలో హాజరైన ఎమ్మెల్యే



నిఖా వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి మే19 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ నందు జమ్మిచేడు సుభాన్ కుమారుని వివాహం వేడుకలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంటనే మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు రిజ్వాన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



**భూత్పూర్,మే 19,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం కరివెన గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎర్ర శేఖర్‌రెడ్డి మనువడి తొలి పుట్టినరోజు వేడుకలు ఆదివారం కరివెన గ్రామంలోఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)హాజరై చిన్నారి ఆశీర్వదించి బాలుడి తల్లితండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి నాయకులు దెంది లక్ష్మికాంత్‌రెడ్డి,తిరుపతిరెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతి



ఆత్మహత్యకు పాల్పడిన కేతావత్ మల్లేష్

**భూత్పూర్,మే19,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్దతండా శివారు భగవాన్ తండాకు చెందిన కేతావత్ మల్లేష్(26)శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడని భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.మృతుడు మల్లేష్ హైద్రాబాద్‌లోని గాజులరామారంలో ఆర్ఎంపీగా ఉంటూ తన భార్య శిరీషతో కాపురముంటుండే వాడని,గడిచిన ఏడాది కాలంగా వీరువురి మధ్య తరచూ గొడవలు సాగు తుండేవని ఎస్సై తెలిపారు.కాగా గత రాత్రి తండాకు వచ్చిన మల్లేష్ ఇంట్లో ఎవరూ లేనిది చూసి తన సిరంజితో ఏదో గుర్తుతెలియని విషాన్ని ఎక్కించు కుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.మృతుడి తండ్రి కేతావత్ పూర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## నేటి నుంచి లక్ష్మీనర్సింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు

**వెల్దండ, మే 19 ప్రభాతవార్త:** మండలంలోని భైరాపూర్ గ్రామంలో వెలిసిన స్వయంభూ శ్రీ లక్ష్మినర్సింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి మే 24 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 22 బుధ వారం లక్ష్మినర్సింహ్మాస్వామి కళ్యాణోత్సవం, వాహనసేవ, 24 శుక్రవారం తెల్లవారుజామున 4.50 గంటలకు స్వామి వారి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## అక్రమంగా డిసిఎం వ్యాన్‌లో తరలిస్తున్న నల్లబెల్లం పట్టివేత



అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు

**లింగాల,మే 19 ప్రభాతవార్త:** అక్రమంగా డిసిఎం వ్యాన్‌లో తరలిస్తున్న నల్ల బెల్లం పట్టుకున్న సంఘటన మండలంలోని శాయిన్‌పేట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. తెల్కపల్లి ఎక్సైజ్‌శాఖ ఎస్సై జనార్ధన్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని శాయిన్‌పేట గ్రామంలో ఆదివారం తెల్ల వారుజామున స్టేట్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్ బిటిమ్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్ ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో గ్రామంలో తనిఖీలు చేపట్టగా, మండలంలో జీల్గుపల్లి గ్రామానికి చెందిన జూలూరి ప్రసాద్, శాయిన్‌పేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటస్వామి ఇద్దరు కలిసి డిసిఎం వ్యాన్‌లో అక్రమంగా ఉంచిన 209 బస్తాల నల్లబెల్లం (6 క్వింటాళ్ల 270 కిలోలు) 50 కిలోల పట్టికతో పాటు వ్యాన్‌నుస్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.అదేవిధంగా గ్రామంలో నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిఐ బాలరాజు, ఎస్సైలు రమణయ్య, సిబ్బంది అరుణ్, యాదగిరి, శంకర్, కృష్ణ, ముజఫర్ పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి మృతి



కేశమోని మల్లేష్‌గౌడ్ (ఫైల్ పోటో)

**వెల్దండ, మే19 ప్రభాతవార్త:** మండలంలోని కంటోని పల్లి గ్రామానికి చెందిన కేశమోని మల్లేష్‌గౌడ్ (36) తన వ్యవసాయ పొలంలో వేపచెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరా ల్లోకి వెళితే... మృతుడు మల్లేష్‌గౌడ్ గత 2 సంవత్స రాల నుంచి మతి స్థిమితం లేక చికిత్స చేయించుకున్న తగ్గకపోవడంతో ఆదివారం ఉదయం వేపచెట్టుకు ఉరే సుకొని మృతి చెందాడు. మృతుడి భార్య, కుమారుడు రోజు మాదిరిగానే వ్యవసాయ పొలానికి వెళ్లగా అక్కడే చెట్టుకు ఉరేసుకొని ఉన్న మల్లేష్‌గౌడ్‌ను చూసి బోరున విలపించారు. చుట్టు ప్రక్కల పొలాల వారు గమనించి పోలీసులకు సమాచారమివ్వడంతో సంఘట న స్థలానికి ఎస్ఐరవి చేరుకొని పంచానామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి పేర్కొన్నారు.

## గుండెపోటుతో అర్జున్‌రాజ్ హఠాన్మరణం



గుండెపోటుతో మృతి చెందిన అర్జున్‌రాజ్

**మక్తల్,మే 19 ప్రభాతవార్త:** మక్తల్‌లో నివాసముంటూ బస్టాండ్ సమీపంలో సొంత వ్యాపారం నిర్వహించే వాడు. కుల నిర్మూలన జరగాలని సమ సమా జం రావాలని అహర్నిశలు కృషి చేసిన అర్జున్‌రాజ్ గుండె పోటుతో హఠాన్మ రణం చెందారు. పలువురు వారికి నివాళులర్పించారు. బస్టాండ్ అంటేనే అర్జున్‌రాజ్ వామపక్షాలకు విప్లకారులకు, ప్రజాసంఘాలకు కేరాఫ్ అడ్రస్‌గా పేరొంది ఎన్నో సామాజిక అభివృద్ధి సేవలను సమాజానికి అందించారు. ప్రజలకు తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు చేశారు. ఎవరొచ్చినా చర్చ వేదిక లో పాల్గొని మొండిగా వాదించేవాడు. ఈ దేశము,ప్రపంచము కులము, మతము గురించి ఎప్పుడు చర్చిస్తూ ఉండేవాడు. అన్ని ప్రజా సంఘాలతో కలిసి ఉంటూ సామాజిక సేవలకు అందుబాటులో ఉంటూ చివరగా గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ నాయకులందరు నివాళులర్పించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న దృశ్యం

**చిన్నంబావి,మే 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొప్పునూరు, బెక్కం గ్రామాలలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మోహన్‌రెడ్డి, బండారి తిరుపాల్ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, మాజీ జడ్పీటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్‌లు మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతదేహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిదంబర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, రమణారెడ్డి, చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్‌కుమార్ పాల్గొన్నారు. జూపల్లి కృష్ణారావు పంపించిన రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమూర్తి, హోటల్ రాముడు, డిఎన్ కృష్ణ, గోవిందు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

### వరద నీటిని చెరువుకు మళ్లించాలి
### వరద ప్రాతాల్లో పర్యటించిన
### మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్,మే 19 ప్రభాతవార్త :** రానున్న రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ ఆదేశించారు. ఆదివారం చెరువు కట్ట (ట్యాంక్ బండ్)ను పరిశీలించారు. చెరువుకట్టను పరిశీలించి వరద నీటిని చెరువులోకి మళ్లించే విషయంపై ఆరా తీశారు. పట్టణంలోని వరద నీటి ఎద్దడిని తగ్గించుటకు ముందస్తు చర్యగా, వరద నీటిని చెరువులోకి మళ్లించే విధంగా పనులను పరిశీలించారు. ఛైర్మన్ వెంట కౌన్సిలర్ ఉమర్, అదేవిధంగా మున్సిపల్ ఎంఇ బస్వరాజ్, డిఇ భరత్,వర్క్ ఇన్స్‌పెక్టర్ నరహరి అధికారులు ఉన్నారు.



చెరువు కట్ట వద్ద పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, అధికారులు

# 'నకిలీ' గాళ్లపై నజర్

- కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు
- పోలీస్,వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయం
- నిరంతరంగా తనిఖీలు చేపడుతున్న ప్రత్యేక బృందాలు
- జిల్లాలో 303 విత్తన డీలర్లు,6 ప్రాసిసింగ్ యూనిట్లు
- డీఏవో వెంకటేశ్ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు



తనిఖీలు చేస్తున్న డీఏవో వెంకటేశ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే19, ప్రభాతవార్త:** రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో టాస్క్‌ఫోర్స్ అధి కారులు,జిల్లా కలెక్టర్లు, వ్యవసాయశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నకిలీ విత్తనాల నియంత్రణకు సరిహద్దు ప్రాం తాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వానకాలం -2024కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై సర్కార్ చర్యలు తీసు కుంటున్నది. ఈవానకాలం సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నది.

**తనిఖీలు ఇలా..:** నకిలీ విత్తనాల ఆనవాళ్లు కూడా లేకుండా చేసేందుకు వ్యవసాయశాఖ,పోలీస్ శాఖ సంయుక్తంగా నిరంతరంగా కృషి చేసు న్నది.నిత్యం తనిఖీలు నిర్వహిస్తుండడంతో నకిలీ విత్తనాలు అమ్మేవాళ్ల ను హడలెత్తిస్తున్నారు.ఫిబ్రవరి,మార్చి నెలలోనే విత్తనాలు తయారు చేస్తారు. ఈ క్రమంలో ఫిబ్రవరి నుంచే తనిఖీలు ప్రారంభించారు. మహ బూబ్‌నగర్ జిల్లాలో 303 మంది విత్తన డీలర్లు (షాపులు), భూత్పూ ర్‌లో6పత్తిప్రాసెసింగ్ యూనిట్లు,3కో-మార్కెటింగ్ యూనిట్లు ఉన్నాయి.

**గత ఏడాది ఇలా..**

గత ఏడాది వానకాలం పంటల సమయంలో ఏవోలను టీంలుగా చేసి వందశాతం తనిఖీలు చేశారు. విత్తన లైసెన్స్, రికార్డులు, దుకాణాల అనుమతి ఇతర పూర్తి వివరాలను పరిశీలించారు. ఎక్కడైనా అనుమతి లేని, రికార్డులు సరిగా మెంటైన్ చేయని వారికి మెమోలు జారీ చేశారు. వ్యవసాయ శాఖకు చెందిన ఇంటర్నల్ స్క్వాడ్ ఏడీ, ఏవోతో కలిసి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీసు శాఖ సమన్వయంతో కలిసి మండలాలకు నాలుగు టాస్క్‌ఫోర్స్, జిల్లాకు ఒక టాస్క్ ఫోర్స్‌తో కలిపి మొత్తం 5 బృందాలుగా చేశారు. 25రకాల పత్తి విత్తనాలను పరిశీలించి, 30శాంపిళ్లను తీసిన సీడ్ టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు. టాస్క్ ఫోర్స్ టీంలతో కలిసి ఎస్పీ నరసింహ, డీఏవో వెంకటేశ్ సిబ్బందితో కలిసి నాలుగు ప్రాసెసింగ్ యూనిట్లను తనిఖీలు చేసి, శాంపిళ్లను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. వ్యవసాయ శాఖ అధికారులు 5 బృందాలుగా ఏర్పడి భూత్పూర్ మండలం పరిధిలోని 5పత్తి విత్తన కేంద్రాలైన వసంత సీడ్స్,సాయి తేజ సీడ్స్,ఆద్యా సీడ్స్,సుదివ్య సీడ్స్,మవాసా సీడ్స్‌లో ఎనిమిది రకాల రికార్డులను తనిఖీ చేశారు.

**విత్తన పాసెసింగ్,డీలర్లకు ఉండాల్సిన పత్రాలు..**

విత్తన ప్రాసిసెంగ్ యూనిట్ల నిర్వాహకులు తప్పనిసరిగా పలు రికార్డులను, పత్రాలను కలిగి ఉండాలి. స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ రిజిస్టర్, ప్యాకింగ్ లేబుల్స్,బల్క్ స్టాక్ రిజిస్టర్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, డెలివరీ చలాన్స్, ప్రాసెసింగ్ రిజిస్టర్ ఇలా ఎనిమిది రకాల రికార్డులను తప్పనిసరిగా కలిగి ఉండాలి.

**లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనండి**



మా తరపున మేము వంద శాతం నకిలీ విత్తనాల అరికేట్టందుకు చర్యలు తీసుకుంటున్నాం. వారానికి ఒక సారి తనిఖీలు నిర్వహిస్తున్నాం. రైతులు మాత్రం లైసెన్సు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనాలి. బిల్లు తప్ప నిసరి తీసుకోవాలి. గ్రామల్లోకి ఎవరైనా వచ్చి విత్తనాలు అమ్మితే అస్సలు కొనొద్దు.అలా ఎవరైనా చేస్తే వ్యవసాయ శాఖ అధికారులకుగానీ, పోలీసు లకుగానీ సమాచారం ఇవ్వాలి.

**- వెంకటేశ్,డీఏవో, మహబూబ్‌నగర్**

# ముగిసిన వీరభద్రుని ఉత్సవాలు

### బండలాగుడు పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

**పానుగల్ మే 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మందాపూర్ గ్రామం లో గత మూడు రోజులుగా వీరభద్రునికి ఉత్సవాలు ఘనంగా నిర్వ హించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే కూడా ఇంటర్ రాష్ట్ర బండలాగుడు పోటీలను నిర్వహించారు ఆదివారం వీర భద్రుని ఆలయ సమీపంలో నిర్వహించిన ఈ పోటీలను రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటకశాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఎంతో వైభవంగా నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు పది జతల ఎద్దులు బండలాగుడి పోటీలలో పాల్గొన్నాయి.బండలాగుడు పోటీలను ప్రారం భించేందుకు వచ్చిన మంత్రి ముందుగా వీరభద్రుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు పోటీలలో విజేత లుగా నిలిచిన వారికి నగదు బహుమతులు ప్రదానం చేశారు. బండ లాగుడు పోటీలలో నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు చెందిన టీసీఆర్ బుల్స్ అచలేష్ రెడ్డికి చెందిన ఎద్దుల మొదటి స్థానంలో నిలువగా 60 వేల నగదు బహుమతిని అందజేశారు నంద్యాల జిల్లా గుమ్మందిన్నె గ్రామానికి చెందిన రాంభూపాల్ రెడ్డి స్థానంలో నిలువగా 50వేల, తృతీయ స్థానంలో గుంటూరు జిల్లా కుందేలపల్లి గ్రామానికి చెందిన పి ఆర్ మెమొరబుల్ కూర్పంది నా ఎద్దులు 40 వేలతో కైవసం చేసుకోగా ,నాలుగువ ఐదవ స్థానాల్లో నంద్యాల జిల్లా పిఆర్ పల్లి గ్రామానికి చెందిన నాగయ్య ఎద్దులు 30 వేలు, కర్నూలు జిల్లా వల్కూరు గ్రామా నికి చెందిన తిరుమలేష్ ఎద్దులు 20, వెలతో నిలపగా చివరి స్థానంలో వనపర్తి జిల్లా ప్రజల దగ్గర గ్రామానికి చెందిన గోపాలకృష్ణ ఎద్దులు వేల రూపాయలు చేసుకున్నాయి కాగా వీరభద్ర ఉత్సవాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పగిడాల శ్రీనివాస్ సాగర సంగం వనపర్తి జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్‌లను ఉత్సవ కమిటీ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ ఛైర్మన్ భాస్కర్ యాదవ్ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ పుల్లారావు గోవర్ధన్ సాగర్ రోహిత్ సాగర్, పుల్లారావు బ్రహ్మయ్యతో పాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తఉల పాల్గొన్నారు.





మాందాపూర్‌లో ఉత్సవాలలో భాగంగా బండలాగుతున్న ఎద్దులు

# అదుపు తప్పి టీస్టాల్‌ను ఢీకొన్న కారు

### - తప్పిన పెను ప్రమాదం



ప్రమాదంలో గాయపడిన గోరటి చంద్రయ్య

**వెల్దండ, మే19 ప్రభాతవార్త:** కారు అదుపు తప్పి టీస్టాల్‌ను ఢీకొన్న కారు హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై గల వెల్దండ మండల కేంద్రంలో ఆదివారం ఉద యం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే. .. హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి వెళ్తున్న షిఫ్ట్ కారు ఎదురుగా వచ్చిన బైక్‌ను తప్పిం చారు. అదే క్రమంలో వెనుక భాగంలో వస్తున్న మరో కారు అదుపు చేయలేక మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పోతేపల్లికి చెందిన అల్లాజీ టీస్టాల్‌ను ఢీకొన గా కారు ముందు భాగంలో ఉన్న టైరు పగిలిపోయింది. దీంతో కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. టీస్టాల్ మూసి ఉండటంతో ప్రమాదం తప్పింది. టీస్టాల్ గోడల్ ధ్వంస మయ్యాయి. భైరాపూర్ గ్రామానికి చెందిన గోరటి చంద్రయ్య కాళ్లకు, నడుముకు గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయ పడిన చంద్రయ్యను ఆసుపత్రికి తీసుకెళ్లారు. సంఘటన స్థలానికి ఎస్ఐ రవి చేరుకొని కారును స్టేషన్‌కు తరలించారు. గోరటి చంద్రయ్య కుమా రుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. హైదరా బాద్ ఉస్మాన్‌నగర్‌లోని తెల్లపల్లికి చెందిన గంధం అన్విత కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైల పుణ్యక్షేత్రానికి వెళ్తుండగా కారు ప్రమాదం జరిగినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



ప్రమాదానికి గురైన కారు

# లబోదిబోమంటున్న మత్స్యకారులు

**ఆత్మకూరు మే19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువులో ఆదివారం రోజు మత్స్యకారులు చేపలు పట్టేందుకు వలలు వేయడంతో వలలకు సాధారణ చేపలకు బదులుగా క్యాట్ ఫిష్ లభ్యం కావడంతో ఒక్క సారిగా ఆత్మకూరు పట్టణానికి చెందిన మత్స్య కార్మికులు లబోదిబోమంటున్నారు. గడి చిన కొన్ని సంవత్సరాలుగా ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువులో మత్స్య కార్మి కులు వానాకాలం ప్రారంభం నుంచి ఇతర ప్రాంతాల నుంచి చేప పిల్లలు కొనుగోలు చేసి చెరువులో వదలడం అనంతరం ఏప్రిల్ మే జూన్ మసాలలో పెద్ద ఎత్తున చేపలు పట్టు కోవడం ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకోవడం అలవాటుగా మారింది కానీ ప్రస్తుతం మాత్రం ఆదివారం రోజు ఆత్మకూర్ మత్స్యకార్మికులు పెద్ద ఎత్తున చేపలు పట్టేందుకు చెరువులో వలలు వేయడం తో క్యాట్ ఫిష్ బయటపడగా కార్మికులు ఒక్క సారిగా లబోదిబోమంటూ తాము వదిలిన చేప పిల్లల అన్నింటిని కూడా క్యాట్ ఫిష్ తినేయడంతో తమ బ్రతుకులు దుర్భరంగా మారునున్నాయని కార్మికులు వాపోతున్నారు చెరువులో లభ్యమైన క్యాట్ ఫిష్ చేపల గూర్చి ఆత్మకూర్ మస్స్యా పరిశ్రామిక సంఘం అధ్యక్షులు అశ్విని కుమార్ తో వివరణ కోరగా గడచిన మూడు సంవత్సరాలుగా మఖ్తల్ మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో ఇతర ప్రాంతాలకు చెందిన వారు ప్రత్యేకంగా క్యాట్ ఫిష్ పెంచడంతో అక్కడి నుండి వర్షాకాలం సీజన్లో క్యాట్ ఫిష్ వరదల్లో కొట్టుకు వచ్చి ఆత్మకూర్ పరమేశ్వరి స్వామి చెరు వులో వేయడంతో తాము వదిలిన చేప పిల్లల నీటిని కూడా ఆహారంగా తీసుకోవడంతో తమకుగత సంవత్సరంనుండికూడా నష్టాలుఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఏది ఏమైనప్పటికి క్యాట్ ఫిష్ బయటపడటంతో గత కొన్ని రోజులుగా పరమే శ్వర స్వామి చెరువులోలభ్యమైన చేపలను తిన్న పలువురు ఆశ్చర్యానికి లోనవుతున్నారు ప్రస్తుతం ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువులో నీరు సమృద్ధిగా లేకపోవడం చేత చెరువులో విషప్రయోగం చేసి క్యాట్ ఫిష్ చేపటన్నింటిని కూడా చంపివేసి ఎందుకు ప్రణాళికలు సిద్ధంచేసుకుంటున్నామని కార్మిక సంఘంఅధ్యక్షులు అశ్విని కుమార్ తెలి పారు ఆదివారం రోజులభ్యమై నటువంటి క్యాట్‌ఫిష్ మూలంగామత్స్య కార్మికులు తీవ్రం గా నష్టపోయినా విషయాన్ని ప్రభుత్వం గుర్తించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సాన్వీరెడ్డికి ఘన సన్మానం



సాన్వీరెడ్డిని శాలువతో సన్మానించి అభినందిస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మే 19 ప్రభాతవార్త:** భారతదేశం తరపున పాల్గొని సాన్వీ రెడ్డి టెన్నిస్ అండర్ -14 సింగిల్స్ , డబుల్స్ లో ఆసియన్ విజేతగా భారత దేశం తరపున ఆడిన వనపర్తి మండలం చిన్న గుంట పల్లి గ్రామనికి చెందిన వీ. సాన్వీరెడ్డి నిలిచారు. టెన్నిస్‌లో భారత దేశం గౌరవాన్ని ఆసియన్ స్థానంలో సాన్వీ రెడ్డి నిలిపారు. టెన్నిస్ ఆసియన్ స్థాయి పోటీలు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈనెల 13 నుంచి 17 వ తేదీ వరకు జరిగాయి 17 న జరిగిన టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్ సింగిల్స్‌లో బంగ్లాదేశ్ దేశానికి చెందిన సుమేరా అఖ్తల్ పై 7-6, 6-2 తేడాతో భారత దేశ టెన్నిస్ క్రీడాకారిణి సాన్వీ రెడ్డి విజయం సాధిం చారు. డబుల్స్ ఫైనల్స్ లో భారత దేశ జోడి సాన్వీ రెడ్డి, నయీమ హుస్సేన్ బంగ్లాదేశ్ దేశ జోడి హైదరాబాద్ హుమేర, సుమేర అక్తల్ పై 7-5, 6-2 స్కోర్‌తో విజయం సాధించారు సాన్వీ రెడ్డి సోదరుడు తనీష్‌రెడ్డి టెన్నిస్ అండర్ -14 ఆసియన్ స్థాయి పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరారు. బంగ్లాదేశ్ నుంచి శనివారం హైదరాబాద్ కు చేరుకున్న సాన్వీ రెడ్డిని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ జీ ఆదిత్యరెడ్డి శాలువతోసన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయా లు సాధించి భారత దేశం, తెలంగాణ రాష్ట్ర, పాలమూరు వనపర్తి జిల్లా పేరుప్రఖ్యాతులు ప్రపంచానికి చాటి చెప్పాలని చిన్నారెడ్డి ఆకాంక్షిం చారు. సాన్వీ రెడ్డి, తనీష్ రెడ్డి తల్లిదండ్రులు వీ. చైతన్య రెడ్డి, సౌమ్యా లను చిన్నారెడ్డి, ఆదిత్యరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అడ్డాకుల,మే 19 ప్రభాతవార్త:** అడ్డాకుల జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన అడ్డాకుల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరా ల్లోకి వెళ్తే అడ్డాకుల మండలం కాటవరం పరిధి లో నేషనల్ హైవే 44 జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం 11 గం.ల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొ ట్టడంతో వ్యక్తి అక్కడికక్కడేమృతిచెందాడు.గమనించిన స్థాని కులు పోలీసులకు సమాచారం అందజేయగా పోలీసులు ఘటన స్థలా న్ని పరిశీలించి చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 30 సంవత్సరాల వయసు ఉంటుందని తెలిపారు. మృతదేహాన్ని మహబూబ్ నగర్‌జిల్లా ఆసుపత్రిమార్చురీకి తరలించినట్లుస్థానిక ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**చిన్నంబావి,మే 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003,04 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గత 20 సంవత్సరాల తర్వాత తోటి మిత్రులను కలుసుకోవడంతో ఒకరి నొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు.విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. నాటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, అజీమ్ పాష, అరుణజ్యోతి, రాణి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప చౌడేశ్వరి పండుగల మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**ఖిల్లాఘనపురం మే19 ప్రభాతవార్త:** బీరప్ప చౌడేశ్వరి పండుగ మహో త్సవంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు మండల పరిధి లోని మానజీపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీరప్ప చౌడేశ్వరి పండుగల మహోత్సవంలో పాల్గొని ప్రజల్లో ఉత్సాహం నిలిపారు కెసి ఆర్ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చి సాగునీరుతో పాటు త్రాగునీటికి అధిక ప్రాధాన్యతరించి గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆదాయ మార్గా లను పెంచి వారు సుఖ సంతోషాలతో పండుగలు జరుపుకునే విధంగా ప్రోత్సహించింది అన్నారు గ్రామీణ ప్రాంతాలలో పండుగలు వల్ల ప్రజల లో భక్తి భావాలు పెరిగి ఐక్యతకు తెలుస్తాయన్నారు పండుగలు నిర్వహి స్తున్న గ్రామ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణయ్య జడ్పిటిసి సామ్యానాయక్ ఎంపీటీసీ నాగన్న యాదవ్ గ్రామస్తులు నారాయణరెడ్డి శివన్న చుక్క కృష్ణయ్య

## డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటిసి



**మక్తల్,మే 19 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మిని ఫంక్షన్ హాల్‌లో నేరెడుగాం గ్రామానికి చెందిన కడుమూరు సిద్దురెడ్డి మనుమ రాలిడోలారోహణ కార్యక్రమానికిమాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో నీటి కుళాయిలకు మరమ్మతులు



**మక్తల్,మే19 ప్రభాతవార్త:** మక్తల్ మున్సి పాలిటీలో ఐదవవార్డు కొత్తగార్ల పల్లిలో గత కొన్ని రోజులుగా నీటి కొరత ఉండడంతో మున్సి పాలిటీ సిబ్బంది దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్లి విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. నల్లా కనెక్షన్లు సరిగ్గా లేక వచ్చే మంచినీరు కాస్త వృధాగా పోతుండడంతో అదే గ్రామానికి చెందిన రాజుగౌడ్ ఆ నల్లాలను తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి గ్రామంలో కొంత వరకై నా నీటి కొరతను అధిగమించేందుకు తన వంతుగా కృషి చేస్తున్నాన ని తెలిపారు.ఈపనికిగాను గ్రామస్తులు రాజుగౌడ్‌ను అభినందించారు.

